# స్నేహితుని పెళ్లాం

రచన:
ఘట్టి కృష్ణమూర్తి

పరీక్షల తొలి రోజున భాను నాకు కనబడలేదు.

తరువాత నేనే వూహించుకున్నాను అతడికి మిగిలి వున్నది గ్రూపు మాత్రమేనని మరిరెండు రోజుల అనంతరంగాని వాళ్ళపరీక్షలు మొదలు కావని— కాగా ఆ రెండు రోజులూ భానుమకలుసుకోలేక పోయాను యెంత ప్రయత్నించినా.

మూడోనాడు— ఇంకాభానూ నాకంట బడలేదు. పరీక్షకు వేళయింది. మూడోగంటకూడా బనాయిస్తున్నారు. ఆదుర్దాగా పరీక్ష హాలంతా కలియ జూశాను. భాను కనిపించలేదు. ఎక్కడ కూర్చున్నాడో నాకు కనబడకుండా? అయినా అతనలా కూర్చుంటాడా?—గడచినరోజుల్లో నేను నా పరీక్ష యెలావ్రాశానో ఒక్కసారి భానూతో చెబితేగాని నాకు తృప్తివుండేదికాదు—

అయిపోయింది టైమ్ ఇక హాలు బయట ఉన్నవాడు పోకిరీలెక్క. భానూ యేమయాడోఅంతు తెలుసుకోకుండా హాలులో అడుగుపెట్ట బుద్ధిపుట్ట లేదు. కాలుకాలిన పిల్లిలా యిటూ అటూ తిరుగుతున్నాను—

కృష్ణయ్య తల వేలాడ వేసుకుని అడుగులో అడుగు వేసుకుంటూ రావటం దూరాన్నుంచి గమనించాను. కృష్ణయ్య అంటే భానుగారి బావమరిది. అతగాడు ఎంతసేపటికీ నడచి వస్తున్నట్టే వుండడు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థిలోవుండే ఆదుర్దా, గుండెదడ—అతడిలో యేకోశానా కనుపించవు. అక్కడే నిలబడి అందరి ఎంకా ఉక్రోషంగా చూస్తున్నాడా, అనిపించింది. కాని నడుస్తూనే వున్నాడు ఎదురుగా వరుగుచ్చుకు వెళ్ళి ఉద్వేగంగా ప్రశ్నించాను, "భానూఏదీ?" అని. నీరసంగా, నిరాశగా అతనిమొహం కనబడగానే నా ఉద్వేగాన్ని మరింత హెచ్చించింది.

అతడు చెప్పాడు "భానూకు వారం రోజుల్నించీ 103జ్వరంవస్తున్నది. గుక్కెడుమంచి నీళ్ళన్నా త్రాగటంలేదు" అని చెవిగ్రాంకొట్టినట్టు రెండుమాటల్లో పరిస్థితంతావివరించాడుకృష్ణయ్య. వొళ్ళు ముచ్చెమటలు కుమ్మరించింది నాలుక లిటలిట్లాడింది. హాలులో అడుగుపెట్టగానే "మంచి నీళ్లు" అని కేకవేశాను. సాయంత్ర భానూకోపం పరుగెత్తాను

యింటిదగ్గర తిరిగి కృష్ణయ్యే ప్రత్యక్షమయాడు మొహం ముడుచుకుని వున్నది. ఒక చేత్తో గుమ్మం పట్టుకు నుంచుని అతడు యే దిక్కు చూస్తాడో యేం గమనిస్తున్నాడో...... నేను ఎదుట నుంచున్న వో క్షణంవరకు నన్ను గమనించినట్లేలేదు, లోపల్నుంచి వచ్చే గుసగుసల్లో వొకమాట మట్టుకి నాకు అస్పష్టంగా వినిపించింది, "చస్తున్నకంటూ తీసుకువచ్చి యింట్లో పెట్టుకున్నావు. నీ మాట నీకు దక్కుతుందో లేదోరా నాయనా!" అని అన్నది యెవరో తెలియదు కాని అదివొక ముసలిగొంతుమాత్రం అవును.

నేను అక్కడ నుంచున్నట్లు గమనించగానే తటాలున గుమ్మందిగి నా ముందుకు వచ్చాడు కృష్ణయ్య, "భానుయేడీ?"అన్నట్టు అతడిపంక

ప్రశ్నార్థకంగా చూశాను. అతను రెండు పంట్లాం జేబుల్లో చేతులు పెట్టుకుని రుద్ధ కంఠంతో అన్నాడు. "మధ్యాహ్నం భానుని వాళ్ళ వూరు తీసుకెళ్లారు" అని "ఇంత జ్వరంలోనే!" అన్నాను ఆశ్చర్య చకితుణ్ణవుతూ. "అవును నేను యింటికి వచ్చేసరికే వెళ్ళిపోయినారు" అన్నాడు కృష్ణయ్య. నేను అతి క్లిష్ట పరిస్థితిలో చిక్కుకున్నాను. వెంటనే వెళ్ళి భానుని చూసి తిరిగివచ్చే వెసులుబాటు లేదు. అప్పుడే వొక ఉత్తరం రాసి పడేశాను. తరువాత — నాలుగు రోజులవరకు జరుగుతున్న పరీక్షలు వదిలి వెళ్ళలేని స్వార్థానికి నన్ను నేనే నిందించుకున్నాను.

నాలుగు రోజులు గడిచిపోయినా నా కెట్టి సమాధానమూ రాలేదు. భాను నామాత్రం వుత్సాహంగా వున్నా నాకు తప్పక సమాధానం వ్రాయించేవాడే! పరిస్థితుల పూర్వాపరాలు వూహించలేని మన స్థితిలో అమ్మాగే బయల్దేరి భానూ వూరు వెళ్లాను. నేను అక్కడికి చేరుకోగానే — కృష్ణయ్య యెప్పుడొచ్చాడో ... హీనమైన అతని ముఖం చూసి నాకు భయం వేసింది. నన్ను చూసి ముఖం కప్పేసుకున్నాడు. ఆ ఇంటిముందు పోగైన కొందరు పెద్దలు చేతులు నులుపుకొన్నట్టు యెక్కడి వాళ్ళక్కడ లేచిపోతున్నారు. నేను గబగబా చేరుకొన్నకొద్దీ కృష్ణయ్య వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. వెంటనే... వూహించుకున్నాను. భాను చనిపోయాడు. అతని శవం దేహంకూడా మనకు అస్పృశ్యమైంది.. కృష్ణయ్యను ఓదార్చటం నా వల్ల కాలేదు — ఎడారి మధ్యలో ఇసుక తుపాను వీచినట్టు అంతా... శూన్యమయం

* * *

తరువాత ఆరునెల్లకి—

ఒక సాయంత్రం పార్కులో బెంచి మీద కూర్చుని ఏదో వేపుకి దృష్టి సారించి ఆలోచిస్తున్నాను

'నిన్ను యెక్కడో చూసినట్టున్నాను' అనే మాట వినిపించింది గొణుగుతున్నట్టుగా. చటుక్కున వెనక్కి తిరిగి చూశాను. అంతవరకు నా పక్కన కూర్చున్నది యెవరో పరకాయించి చూడలేదు. ఆయన నన్నే ఉద్దేశించి ఆమాట అన్నట్టు తోచింది. సమాధానం చెప్పటానికిముందు ఆయనెవరో నన్నెలా గుర్తించ గలిగాడో అని క్షణం ఆలోచించాను. ఆయన భాను మామగారని నాకు గుర్తుకొచ్చింది. వెంటనే అన్నాను, "బహుశా మీ యింట్లోనే చూసి వుంటారు" అని. ఆయనకి అమితమైన ఆశ్చర్యం వేసింది. నావంక పరీక్షగా చూశాడు.

"ఒకనాడు భానూతోకూడా ఆఁ.....ఆఁ.... బాబు. బాగా గుర్తువచ్చింది" అని అలా అంటూ ఆయన కంట తడిపెట్టుకోవటం చూశాను. "ఎందుకు బాబుగారూ? మీరుకూడా అలా విచారపడతారు? నిజానికి శ్యామలా దురదృష్టవంతురాలు" అన్నాను ఓదారుస్తూగా.

"దురదృష్టం యెవరిదైతేయేం. ఇంట్లో పెడుగు పెట్టి భరించలేక పోతున్నాను" అన్నాడాయన కంఠంలో హృదయం వ్యక్తమౌతున్నట్టు కళ్ళజోడు తీసి ఉత్తరీయం కొంగుతో రెండు కనుకొలకులూ అద్దుకున్నాడు. లేచి వెళ్ళిపోయాడు.

మరో నాలుగు రోజులకి యిద్దరము ఆ బెంచి మీదనే కూర్చున్నాము. ఆయన ముఖం నేడు అంతగా దుఃఖంతో నిండుకుని లేదు. కొంత తేటదనం కానవస్తోంది.

బహుశా యెదటి వ్యక్తికికూడా తనఆపత్తును గురించి పూర్తిగా తెలిసిన తర్వాత మనం దుఃఖం అంతగా పొర్లుకు రాదేమో! ఏమైనా నేటి సంభాషణ అంతా యేదో గొప్పచరిత్ర ఇమిడివున్నట్టు నాకు అర్థమయింది. సంఘసంస్కారము అనేవిషయం ప్రస్తావనకు తెచ్చి ఆయన ఇలా అన్నాడు. "నిజానికి నేటి లోకంలో యెందరో కన్యలు తల్లిదండ్రుల కడుపులో చిచ్చుపెట్టి వాళ్లు జీవితాంతము దుఃఖంలో కుమిలి పోతున్నారు.

సంస్కారపు కబుర్లు చెప్పేవాళ్ళేగాని కార్య శూరులు, ముందుకువచ్చేవారు యువకుల్లో ఈ నాటికీ లేరు'' అన్నాడు

ఇల్లాంటి సంస్కరణలు పనులు జరగాలంటే అడ్డుపడే పెద్దలున్నారు గాని యువకుల మనస్తత్వంయెప్పుడూ వల్లాసకే ప్రవహిస్తూ వుంటుంది'' అన్నాను.

"అవును, అయినా కుర్ర వాళ్లు స్వతంత్రించి యేపనీ చెయ్యలేరు'' అన్నాడాయన. ఒక్కక్షణం ఆగి తిరిగీ ఆయనే అన్నాడు, "మనలో కొందరు పెద్దలు అసలకో బడేవాళ్లు యేపని చేసినా గొర్రెల మందలా అందరూ దానినే అనుకరించటం పరి పాటి అయి పోయింది మొన్నశాస్త్రులు కులాం తర వివాహంచేసే సరికి అందరూవచ్చి ఎలారు పక్షిల్లాగ ఒక్కడికీ అడ శాస్త్రులు ఎమ్మతిమ్మిట్లు'' అన్నాడు తన మనసులో వున్న అక్కసు వెళ్ళగక్కుతున్నట్టు.

''మనవాళ్ళతో వున్న పెద్ద చిక్కు అదే. కాలాన్ని గుర్తించి నడుచుకోలేక పోవటం అంటూ కృష్ణయ్య యిప్పుడెక్కడున్నాడు?'' అని సంభాషణ మరోదోవకి త్రిప్పాను.

'వాడు వాల్తేరులో వున్నాడు. బి. కాం. చదు వుతున్నాడు ఏంలాభం? ఇద్దర్నీ కలిపి చదివిద్దా మనుకున్నాను' అని నిస్పృహగా చప్పరించి వూరుకున్నాడు. ఆయన—

ఆ యిద్దరిలో వొకడు భాను, అతడు వాళ్ళ సంసార పరిస్థితుల్నిబట్టి 'ఇంటర్' దాటి చదవ లేడనీ తను బి. కాం కూడా చెప్పించి ప్రాక్టీసు కురావాలనీ మంచివాడు బుద్ధిమంతుడు అనీ, ఆస్తిపాస్తులు లెక్కచూడకుండా తన కూతురి నిచ్చి పెళ్లిచేశాడు,

ఎదురుకుండా పందిరిని అల్లుకుంటున్న మాలతీ తీగలవైపుకు తీక్షణంగా చూస్తున్నట్టు కనిపించాడు. కొంతసేపు ఆగి నా మొహం లోకి పరీక్షగా చూస్తూ అడిగాడు. "నీకు వివాహ మెందా?" అని

"లేదు" అని మొహం అదోలాపెట్టి కాలర్ సవరించుకుంటూ సమాధానం చెప్పాను.

ఇంతవరకు "నీకు పెళ్ళయిందా?" అని నన్నెవరూ అడిగలేదు. ఆ మాట ఆయన అడిగే సరికి ముందుగ కొంత కంగారుపడ్డమాట నిజం. ఆయన మాట అందుకుని "మా కృష్ణయ్యకూ నీకూ చాలా స్నేహమనుకుంటా" అని.

"అవును తరుచు భానూ మేమూ కలసి తిరు గుతూ వుండడంవల్లా వాళ్ళతోపాటు నేనుకూడా" అని అంటూ వుండగానే ఆయన అన్నాడు. "దావాలి వాడూ వస్తాడు, ఇవ్వాళ రాత్రికో రేపు ఉదయానికో— ఇవ్వాళనుంచీ వాళ్ళకి శలవులు కాబోలు." అని ఆ రోజు సంభాషణ అంత టితో ముగిసింది. ఇద్దరమూ లేచాం. ఆయనతో పాటు వాళ్ళయింటివరకూ వచ్చాను.— "శలవ్" అన్నాను.—

మర్నాడు నేను సాయంత్రం బజార్లో న్యూస్ ఏజన్సీ దగ్గర నుంచుని ఏదో పత్రిక తిరగేస్తూంటే వెనక నుంచి వచ్చి వీపు తట్టాడు కృష్ణయ్య --- భానూ వచ్చేసరికి ఇంతవరకూ అతడు నామీద చెయ్యి వేస్తూ యిదే మొదటసారి. యూనివర్సిటీ ఎన్నో సార్లు కనిపించినా నా లోపల యేదో బాధపడు తున్నట్టు యిద్దరమూ మీరముగా నవ్వుకోవటము అంతటితో వెళ్ళిపోవటం జరుగుతూ వుండేది. నోరు తెరచి సరిగా మాట్లాడినట్టు కూడా గుర్తు లేదు. అందులోనూ అతడు చాలా మితభాష కూడా కావటంవల్లా అతని తరహానుబట్టి ఎదటి వాళ్ళను కదిలించి మాట్లాడే స్వభావం మనిషి కాదు. ఇప్పుడు అంత చొరవగా వచ్చి భుజం తట్టడంలో నన్ను గురించి యింటిదగ్గర యేదైనా సంభాషణ జరిగివుండాలి అనిపించింది, ఇంతే కాదు- వాళ్లనాన్న యితడితో అంతకుమించి యే మైనా చెప్పివుండాలి. అనికూడా తోచింది. భుజం మీద చెయ్యి వేశాడేగాని మొదటగా యేంమాట్లా

జాలో అతనికి తోచినట్లు లేదు. నేనే అన్నాను, "ఎప్పుడొచ్చావోయ్?" అని.

"రాత్రి వచ్చాను" అని కృష్ణయ్య సమాధానం చెప్పాడు. ఇద్దరం చేతులు పట్టుకుని పార్కు వేపుకు నడిచాం. ఈ మధ్యలో మాట్లాడింది రెండు మాటలు మాత్రమే—ఒక విషయం—భుజంమీద చెయ్యి వేసినప్పుడు అతడిలోవున్న వుత్సాహం తరువాత అంతగా కనుపించలేదు. నేను అడిగాను "హెల్తు బాగుంటుందా?" అని 'ఆఁ..' అని మాత్రమే సమాధానం చెప్పాడు కృష్ణయ్య ఇద్దరం మామూలుగా నేను కూర్చునే బెంచిమీద కూర్చున్నాం....ఆయన రాకపోవటం చూసి మీ ఫాదరు ఇవాళ రాలేదే!' అన్నాను ముభావంగా, కృష్ణయ్య తిరిగి అంత తొందరగా సమాధానం చెప్పలేకపోయాడు. కాని —"ఏదో మీటింగు వున్నదట క్లబ్బుకు వెళ్ళారు కాస్త ఆలస్యంగా వస్తాడేమో —అంటూ జేబులోనుంచి రెండు వక్కపొడి పొట్లాలు తీసి నాకొకటి యిచ్చాడు. ఇద్దరం చెరొక సిగరెట్టు ముట్టించాము. నాకు సిగరెట్లు అలవాటు అంతగా లేకపోయినా ఖాను వున్నప్పుడు అతడి బాముతో అప్పుడప్పుడూ కాలుస్తూవుండటం జరుగుతూ వుండేది. ఇంతమందికి కాస్తో కూస్తో అలవాటు చేసిందికూడా కృష్ణయ్యే కాని, అప్పట్లో వీధుల్లో నుంచుని కాల్చే ధైర్యం యెవ్వరికీ వుండేదికాదు ఎటొచ్చీ కృష్ణయ్యే అన్నాడు వైజాగ్‌లోవుండగా సిగరెట్టు బాగా కాల్చుకోవడం అలవాటయింది' అని

మీ ఫాదరు... .. ?అని ప్రశ్నార్థకంగా అతని మొహంలోకి చూశాను,— ఆఁ.. యిప్పుడు ఆయనా యేమీ అనటంలేదు అన్నాడు కొంచెం విదిలించుతూ. ఇద్దరం వొక్కసారి పొగ పీల్చి వదిలిపెట్టాం —

"ఏమిటో. మా నాన్నకూడా యేమీ తోచక కంససిబిడ్డ కాలం సతమతమౌతున్నాడు." ఒక క్షణం తరువాత మాట అందుకున్నాడు కృష్ణయ్య. ఇతడుకూడా ఆ ధోరణిలోనే అంత దిగులుగానే మొహం పెట్టి మాట్లాడటం మొట్ట మొదట నాకు కొంత ఆశ్చర్యం కలిగించినా అంత ఆశ్చర్యపడవలసిన విషయమేమీకాదనీ తరువాత నాకు నేనే సమాధానం చెప్పుకున్నాను.

"అవును పాపం! ఖానుని గురించి గడచిన రెండు రోజులూ చాలా దిగాలుగానూ ఆవేదనగానూ మాట్లాడారు" అని అన్నాడు

"ఇంట్లో అడుగుపెడితే చాలు మనసు సంతోషంగా వుండదుకదా! ఇద్దరూ చెరోపక్క ఏడుస్తూ కూచుంటారు. అందులో రాత్రి నేను వైజాగ్ నుంచి వచ్చిందగ్గరనుంచీ మరీను" అన్నాడు కృష్ణయ్య.

"ఇద్దరెవరు?" నేను అడక్కుండా వుండలేకపోయాను

"మా పెద్ద సిస్టర్ కూడా......" మాట సగం మింగేశాడు. సిగరెట్టు కింద పారేసి విషాదంగా అతని మొహంలోకి చూశాను. తరువాతి వంగతంగా కృష్ణయ్యే చెప్పాడు— వాళ్ళ పెద్దక్కయ్యను చాలా సంపన్నుల యింట్లో యిచ్చారు, నాలుగు వేల కట్నం యిచ్చి.

అతను అఖండమైన తెలివిగలవాడు. ఆర్థిక శాస్త్రంలో యమ్ ఏ, ప్యాసైనాడు. తరువాత మరి రెండు డిగ్రీలు కూడా సంపాదించాట. నాలుగు రోజుల జబ్బుతో - ఒకనాటి రాత్రి హఠాత్తుగా చనిపోయాడు. అతను పోయేసరికి వాళ్ళక్కయ్య గర్భవతి. ఇప్పుడొక మగపిల్లవాడు.— ఇక ముందు మాట్లాడలేకపోయినాడు కృష్ణయ్య. జేబు రుమాలుతో రెండు కళ్ళూ అద్దుకుని తూష్ణింభావం వహించాడు,

ఈ విషాద చరిత్ర యింతటితో అంతం కాకుండా యిప్పుడు ఖానూ కూడానా?—నాకూ కళ్ళు చెమ్మగిలినయ్,

తిరిగి మాట్లాడుతున్నాడు కృష్ణయ్య— అందుకే మా ఫాదర్ మరీ కుమిలి కుమిలి పోతున్నారు. అసలు యెక్కువకాలం యింటోకూడా

వుండరు. ఏ క్లబ్బులోనో లేక స్నేహితుల యిళ్ళకో వెళ్ళి కాలం గడుపుతూ వుంటారు ఒక రోజున యేమీ తోచక పదకొండు గంటలకు భోజనం చేసి బెజవాడ వెళ్ళి సాయంత్రానికి తిరిగివచ్చారుట" అన్నాడు.

"మనకు మనం చేతులారా చేసిందేమీ లేక పోయినా యిలాంటి పరిస్థితులలో వాళ్ల ముందు వుండడంకూడా దుర్భరముగానే వుంటుంది" అన్నాను ఓదారుస్తున్న ధోరిలో.

తరువాత కొంతసేపటికి అన్నాడు కృష్ణయ్య వింకంగా మొహంపెట్టి—"జరిగిందేదో జరిగింది. ప్రస్తుతం మా నాన్నని వొక విషయం బాధిస్తోంది. ఏమైనా సరే మా చెల్లెలికి తిరిగి మారేజ్ చెయ్యాలనుకుంటున్నారు. కాని సాహసించి యేమీ చెయ్యలేరు వాళ్ళతోను వీళ్ళతోను సంప్రదిస్తారు.

కొందరితో యీ మాటే అంటే ముక్కుమీద వేలేసుకున్నారుట పైగా అన్నారుట— మన సాంప్రదాయం మంట గలుపుతావా" అని ఎవరితోనూ సంప్రదించవద్దు: చేయదలచుకున్న దేదో చెయ్యండి అన్నాను రాత్రి, క్లబ్బులోవున్నప్పుడు యీ విషయమే ప్రస్తావనకురాగా కొందరు తప్పకుండా చెయ్యమని నిర్బంధ పెట్టారు.

వెంటనే అందుకుని అన్నాను "అంతకంటే యీ రోజుల్లో ఎవరుమటుకు యేం సలహా యిస్తారు? కరుడుగట్టిన వాళ్లు ముగ్గురో నలుగురో తప్ప" అని కృష్ణయ్య మాట్లాడలేదు— తిరిగి నేనే అన్నాను. "ఈ సంగతంతా మీ ఫాదరు మొన్న చాలా ఉద్రేకంగా అన్నారు అని కృష్ణయ్య మొహం కొంత తేటగా కనుపించింది. చెప్పటం మొదలు పెట్టాడు. మెర్క్యూరీ లైట్ల వెలుగులో అతని మొహం వంక వొకసారి పరీక్షగా చూసి వూరుకున్నాను—"భాను పోయినా దని మనమందరం విచారపడ్డాం. కాని, లాభమేమిటి? మనం యిద్దరం స్నేహితులం కావటానికికూడా అతనే ముఖ్య కారణం. మన స్నేహం యింతటితో అంతమయిపోదు. దాన్ని పురస్కరించుకునే నీతో వొకమాట చెప్పాలనుకుంటున్నాను స్నేహం అన్నిటికంటె సన్నిహితమైనది కాదు మరీ? మా నాన్నగారుకూడా యీ భారం నామీదే పడవేశారు గత రెండు రోజాలల్లోనూ నీతో మాట్లాడినా మొగాం ముందర చెప్పలేక నాతో అన్నారు. మా చెల్లెల్ని నువు తప్పక మారేజి చేసుకోవాలి....అన్నాడు

కృష్ణయ్య పరధ్యానంగా వింటున్నవాడిని చటుక్కున అతని మొహంవంక చూశాను.

సంభవంతో యేమిటో మాట్లాడాలని మాటకోసం తడుముకుంటున్నాను కృష్ణయ్య యెడం చెయ్యి నా బుజంమీదవేసి ఇలా అన్నాడు "ఇది వూరికే చెప్పినమాటకాదు మేము లోలోపల యెంతో యేడ్చి యేడ్చి నీతో అన్నమాట. మనకున్న స్నేహాన్నిబట్టి సాహసించి చెప్పగలిగాను అన్నాడు

నేను మాట్లాడటం మర్చిపోయి ఆలోచించటం మొదలుపెట్టాను

అతను మాట్లాడిన ప్రతిమాట వెనకా ఎంతో ఆవేదన ద్యోతకమయింది. ఏమైనా పరిస్థితుల ప్రాబల్యానికి ఏ వ్యక్తియైనా తప్పక గురికావలసినదే! అనుకున్నాను నా బుజం మీద నుంచి చెయ్యితీసి గడియారం చూసుకున్నాడు కృష్ణయ్య లేచి వెడదామా! అన్నట్లు నా వంక చూశాడు. ఇద్దరం బయలుదేరి సాలోచనగా అడుగులో అడుగు వేసుకుంటూ నడిచివస్తున్నాం. వాళ్ల యింటి దగ్గర ఆగిపోయాడు కృష్ణయ్య. నేను ముందుకు నడిచిపోయాను.

కృష్ణయ్య అన్నమాటలో అవంతైనా అతిశయోక్తి వుండదు వాళ్లలో వాళ్లు యెంతో మధనపడి తుదకీ విధంగా తమ అభిప్రాయాన్ని ప్రకటించి వుండవచ్చు ఇప్పుడు నామీద పడిన భారం వొక్కటే. "పెళ్లి"

నేను భానూకు స్నేహితుణ్ణని, అతని రహస్యాలు నాకు తెలియనివంటూ వుండవనీ, లీలకు తెలుసు. ఎన్నోసార్లు మేమిద్దరం గదిలో కూర్చుని పుస్తకాలు చదువుకుంటూ వుండడం ఒక ప్రక్కమీద పడుకుంటూవుండగం కూడా చూసింది లీల. అంతేకాదు యింకా కన్నె ముసుగులోవున్నా భానూ దగ్గర యింగ్లీషు చదువుతూ వుండటం అతి చనువుగా మెలుగుతూ వుండడంకూడా కద్దు. అట్టి పరిస్థితుల్లో నేడు మరొకణ్ణి పెళ్లాడ లంటే లేక, హృదయం అన్యాక్రాంతం చెయ్యాలంటే లీల చెయ్యగలదా? — భానూ స్థానాన్ని నేను ఆక్రమించగలనా?— ఈ ఆలోచినలన్నీ నా మనసును గజి బిజి చేసేస్తున్నాయి.

ఇవ్వాళ కృష్ణయ్యగాని వాళ్ల నాన్నగాని కనుపించితే యెలా మాట్లాడడం? రాత్రినుంచీ వాళ్ల యింట్లో యీవిషయమే చర్చిస్తూ వుండివుండాలి పైగా నన్ను గురించి వాళ్లలో వాళ్లే యేదైనా నిర్ణయంకూడా చేసుకున్నారేమో....

ఏమీ పాలుపోక ఉన్నపళంగానే చొక్కా వేసుకుని బయల్దేరాను.

మూర్తీ! వెనకనుంచి కృష్ణయ్య పిలుపు— అంతవరకూ వీళ్ళయిల్లు సమీపించాననే జ్ఞానం కూడా లేదునాకు. రెండుమెట్లు ముందుకు నడిచి బజారువెడదాం రమ్మన్నట్టు కృష్ణయ్యవంక చూసి తల వూపాను. కృష్ణయ్య మెట్లుదిగి వచ్చాడు. భుజంమీద చెయ్యివేసి ఇంట్లోకి లాక్కుపోతున్నాడు. "బజారుపోదాం రారాదూ!" అంటున్నాను వెనకడుగు వేస్తూనే ఆమాట వినిపించికూడా కృష్ణయ్య నన్ను లాక్కుపోయాడు. పడకకుర్చీలో కూర్చోబెట్టాడు నన్ను. ఒకక్షణం ఆగి లోపలకు రమ్మన్నాడు. వెళ్ళాను. పళ్లెంలో పెట్టిన కారంబూందీ ఎక్కువ మిగల్చకుండా తినేశాను. వాకిట్లోకి వచ్చి పడక కుర్చీలో కూర్చున్నాను. కృష్ణయ్య పక్కపొడిడబ్బా చేతికిచ్చాడు. మరీ అంత తక్కువ కాకుండానే తీసి నోట్లో వేసుకున్నాను. అతను డ్రస్ వేసుకు వచ్చే లోపల యింట్లో యేమో గుసగుసలు వినబడినయ్ అవీ విన్నాను. మేమిద్దరం బజారు బయల్దేరాం.

పార్కు గుమ్మంముందుకు చేరుకునే సరికి రోజూ కూర్చుంటున్న బెంచీ ఆహ్వానించింది. ఇద్దరం అక్కడే కూర్చున్నాం.

ఇవ్వాళ కృష్ణయ్యే ముందుగా మాట్లాడటం మొదలు పెట్టాడు—తనచెల్లెలి విషయంలో నామీదనే యెక్కువభారం వేసుకున్నాడుట. వాళ్ల నాన్నగారు లీలను పిల్చి అడిగారుట మూర్తిని. తప్పకుండా పెళ్లిచేసుకుంటాను అన్నదిట. వాళ్ల అక్కయ్య అమ్మ అందరూ సమ్మతించారుట. ఏమైనా యీ పెళ్లికి అంగీకరించి మమ్మల్ని ధన్యులని చెయ్యవలసిందని ప్రాధేయ పడ్డాడు. అది నాబాధ్యత అయినట్లే అంగీకరించాను. నా విద్యుక్త ధర్మంగానే భావించాను.

★


ఏజంట్లు కావలెను

"ఆనందవాణి" పత్రికను కమీషనుపద్ధతిమీద విక్రయించడానికి మా ప్రతినిధులు లేని ప్రాంతాలలో ఏజెంట్లు కావలెను. ధరావత్తు కట్టగలిగినవారు ఇతర వ్యాపార వరతులకు ఈ దిగువచిరునామాకు వ్రాయవచ్చును.

మేనేజరు
ఆనందవాణి
12, తంబుచెట్టి వీధి
మద్రాసు - 1